చిల్పూరు : తీగల తండా గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

అవగాహన లేకుండా 'అభయహస్తం' ఫారం

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్/చిల్పూరు, జనవరి 2 : ప్రజాపాలన కార్యక్రమంలో ఐదు గ్యారెంటీల సంక్షేమ పథకాలకు ప్రజల నుంచి స్వీకరిస్తున్న అభయహస్తం దరఖాస్తు ఫారం అవగాహన లేకుండా ఉందని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం మండలంలోని చాగల్లు, కోమటిగూడెం, రంగరాయగూడెం గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ అన్ని పథకాలకు ఒకటే దరఖాస్తు ఉండడం చూస్తే అవగాహన లేకుండా తయారు చేశారని తెలుస్తున్నదన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇస్తామని ఫారంలో పొందుపర్చారని తెలిపారు. ఉద్యమంలో జర్నలిస్టులతోపాటు ప్రతి ఒక్కరు పోరాడారని, ఇందులో కొందరిపైనే కేసులు నమోదు కాగా, చాలా మందిపై నమోదు కాలేదన్నారు. అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ నేతలు ఇప్పటి వరకు ఆమాటే మాట్లాడడం లేదని, ఆర్థిక శాఖ మంత్రి కూడా హామీ ఇవ్వలేదని చెబుతున్నారని శ్రీహరి వివరించారు. 'రైతుబంధు' ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు ఎకరం లోపున్న వారికే ఇచ్చారని ఆయన విమర్శించారు. మిగిలిన వారికి ఇవ్వకపోవడంతో పంటల సాగు ఎలా అని ప్రశ్నించారు. కౌలు రైతును ఎలా గుర్తిస్తారని, వ్యవసాయ కూలీలందరూ ఉపాధి హామీ పనులు చేస్తున్నందన వారందరికీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అభయహస్తం దరఖాస్తు ఫారాల కొరత ఉందని, పలు గ్రామాల్లో ఫారాలు లభించక ప్రజలు ఇబ్బందులు ఎదర్కొంటున్నారన్నారు. మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం అని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం సమ్మక్క జాతరకు మాత్రం లేదని చెప్పడం ఏమిటని కడియం ప్రశ్నించారు. వంద రోజుల్లో హామీలను అమలు చేయకుంటే ప్రజలపక్షాన నిలిచి పోరాడుతామని శ్రీహరి స్పష్టం చేశారు.

సంక్షేమ పథకాలు అర్హులకు అందించాలి

అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. చిల్పూరు మండలం తీగల తండాలో మంగళవారం నిర్వహించిన ప్రజాపాలనలో ఆయన ప్రసంగించారు. మహాలక్ష్మి పథకంలో పేద మహిళలకు ప్రతినెలా రూ.2500, వంటగ్యాస్ సిలిండర్‌ను రూ. 500 అందించాలన్నారు. రైతుభరోసా పథకంలో ఎకరానికి ఏటా రూ.15,000, వ్యవసాయ కూలీలకు రూ.12,000 చెల్లించేలా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని శ్రీహరి కోరారు. అనంతరం గ్రామంలో తాగునీటి సమస్యపై స్థానికులు వివరించగా నెల రోజుల్లోగా బోరు వేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాలోత్ లక్ష్మీఠాకూర్, ఎంపీటీసీ మారెపల్లి లాలితాదేవిశ్యామ్‌కుమార్‌రెడ్డి, గ్రామ అధ్యక్షుడు తీగల సాంబరాజు, కనకయ్య, మండల స్పెషల్ ఆఫీసర్ రమేశ్, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీవో మాధుసూదనాచారి, ఆర్ఐ కల్పల శ్రీనివాస్, హెచ్ఈవో బుచ్చిరెడ్డి, ఐసీడీస్ సూపర్‌వైజర్ దూలమ్మ, టీఏ చేరాలు, ఏఈవో నర్సింహులు పాల్గొన్నారు.

గుండెపోటుతో కారోబార్ మృతి

కృష్ణస్వామి (ఫైల్)

లింగాలఘనపురం, జనవరి 2 : మండలంలోని నెల్లుట్ల కారోబార్ చెరుకు కృష్ణమూర్తి (66) మంగళవారం గుండెపోటుతో మృతిచెందాడు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కారోబార్‌గా 40 ఏళ్లుగా పని చేస్తున్న కృష్ణస్వామి ప్రతి రోజూ మార్నింగ్ వాక్‌కు వెళ్తుంటాడు. ఎప్పటిలాగే మంగళవారం మార్నింగ్ వాక్‌కు వెళ్లి గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద సేదతీరుతుండగా గుండెపోటు వచ్చింది. గమనించిన స్థానికులు అతడిని దవాఖానకు తరలిస్తుండగా కృష్ణస్వామి మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు, కుమారులున్నారు. మృతుడి కుటుంబాన్ని ఎంపీపీ చిట్ల జయశ్రీఉపేందర్‌రెడ్డి, సర్పంచ్ చిట్ల స్వరూపా రాణిభూపాల్‌రెడ్డి, ఎంపీవో మల్లికార్జున్, పంచాయతీ కార్యదర్శి రొండ్ల శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించారు. మృతదేహంపై పుష్పగుచ్ఛాలుంచి నివాళులర్పించారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నాక్లయింట్ శ్రీమతి కొండా @ కోమటి సృజన, W/o కొండా హనుమాన్ ప్రసాద్, జ్యోతి రెసిడెన్సీ, కాకతీయ కాలనీ, హనుమకొండ గారి తండ్రి గారైన కోమటి వీరస్వామి, S/o సమ్మయ్య, గ్రా॥ & మం॥ శాయంపేట, జి॥ హన్మకొండ వాస్తవ్యులు వయోభారం తీవ్రమైన అనారోగ్య సమస్యలతో అపస్మారదశలో ఉన్నాడు.

ఎవరైన నా క్లయింటు తండ్రి కోమటి వీరస్వామి గారితో ఏమైనా లావాదేవిలు, క్లయిమ్‌లు, లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల నేటి నుండి (7) రోజులలో క్రింది అడ్రస్సు వారికి లిఖిత పూర్వకముగా తగు సాక్ష్యాధారాలతో తెలియజేయగలరు. లేని యెడల ఎవ్వరికి ఎలాంటి లావాదేవిలు, ఆక్షేపణలు, క్లయిమ్‌లు గాని లేవని భావించి భవిష్యత్తులో ఏకైక వారసురాలిగా నా క్లయింట్ తీసుకునేదే తుది నిర్ణయముగా భావించాల్సి వస్తుందని ఇందుమూలముగా తెలియజేయునైనది.

సం/- **మేరుగు శ్రీనివాస్** అడ్వకేట్
ఇ.నెం. 3-570/1, వెల్లంపల్లి రోడ్, పరకాల, జి॥ హనుమకొండ.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

లింగాలఘనపురం, జనవరి 2 : జనగామ-సూర్యాపేట హైవేపై మండలంలోని వడిచర్ల పెట్రోలు పంపు సమీపంలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందినట్లు ఎస్సై ప్రవీణ్ తెలిపారు. మరిపెడ బంగ్లాకు చెందిన కొలోత్ నరేశ్(33) హైదరాబాద్‌లో ఉంటున్నాడు. మంగళవారం గ్రామంలో జరిగిన ప్రజాపాలన సభకు హాజరై బైక్‌పై తిరిగి వెళ్తున్నాడు. వనపర్తికి చెందిన ట్రాక్టర్ పెట్రోలు బంక్‌లో డీజిల్ పోయించుకుని వెళ్తూ బైక్‌ను ఢీకొంది. ఈ ఘటనలో నరేశ్ అక్కడికక్కడే మృతిచెందాడు. బైక్‌పై వెళ్తున్న బంధువు కవితకు గాయాలయ్యాయి. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి

- 'ప్రజాపాలన' గ్రామ సభల్లో జడ్పీ సీఈవో అనిల్‌కుమార్
- గ్రామాల్లో కొనసాగుతున్న కార్యక్రమం



నర్మెట : మచ్చుపహాడ్‌లో మాట్లాడుతున్న జడ్పీ సీఈవో అనిల్‌కుమార్

నర్మెట, జనవరి 2 : సంక్షేమ పథకాల కోసం అర్హులైనవారు దరఖాస్తు చేసుకోవాలని జడ్పీ సీఈవో అనిల్‌కుమార్ కోరారు. మంగళవారం మండలంలోని మచ్చుపహాడ్, ఇసుకబాయితండా, గండిరామవరం గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో ఆయన మాట్లాడారు. జనగామ ఆర్డీవో మురళీకృష్ణ మచ్చుపహాడ్, ఇసుకబాయితండా గ్రామాల్లో ప్రజలందించిన దరఖాస్తులను పరిశీలించారు. గండిరామవరంలో జడ్పీ సీఈవో అనిల్‌కుమార్ దరఖాస్తుదారులతో మాట్లాడారు. ఈ నెల 6వ తేదీ వరకు గ్రామపంచాయతీలు, ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో దరఖాస్తులు అందించవచ్చని సూచించారు. కార్యక్రమంలో సర్పంచులు రామిని శివరాజ్, జ్యోతి కిషన్, బానోత్ అనిత మంగనీయా, ఎంపీటీసీలు బానోత్ లలిత, సోమ్లానాయక్, ఎంపీడీవో ఖాజానయీమొద్దీన్, తహసీల్దార్ వెంకన్న పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : మండలంలోని వీఎస్సార్‌నగర్, కట్కూర్, బోనకొల్లూరు, కేశిరెడ్డిపల్లి గ్రామాల్లో మంగళవారం ప్రజాపాలన గ్రామసభలు జరిగాయి. ఆయా గ్రామాల సర్పంచ్‌లు కోనేటి స్వామి, ముశిని సునీతారాజుగౌడ్, ఐలయ్య, మల్లవరం దివ్యాఅరవిందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభల్లో ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమం చేపట్టిందన్నారు. దీనిని వినియోగించుకోవాలని కోరా రు. ఎంపీటీసీలు కర్ణాల వేణుగోపాల్, తహసీల్దార్ విశాలాక్షి, మండల ప్రత్యేకాధికారులు ఇస్మాయిల్, బాలకృష్ణ పాల్గొన్నారు.

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : మండలంలోని వడిచర్లలో 608 కుటుంబాలుండగా ఆరు కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రజాపాలన కొనసాగించారు. మాణిక్యపురంలో 242 కుటుంబాలుండగా 3 కౌంటర్లు, ఏనెబావిలో 80 కుటుంబాలుండగా 2 కౌంటర్లను ఏర్పాటు చేశారు. వడిచర్లలో 555 దరఖాస్తులు, మాణిక్యపురంలో 322, ఏనెబావిలో 128 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. వడిచర్లలో జరిగిన గ్రామసభను కలెక్టర్ శివలింగయ్య, అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్‌కుమార్ పరిశీలించారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు కడారి కృష్ణ,చౌదరపెల్లి శ్వేతాపూర్ణచందర్, యాదమ్మ ఎంపీటీసీ గండి మంగవ్వ యాదగిరి తహసీల్దార్ వినయలత,ఎంపీడీవో సురేందర్ నాయక్, స్పెషలాఫీసర్లు శంకరయ్య,లత, ఎంపీవో మల్లికార్జున్, ఏఈలు శంకరయ్య, శ్రీనివాస్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు హంసమ్మ, సావిత్రి, ఏవో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

దేవరుప్పలలో..

దేవరుప్పుల : మండలంలోని ధరావత్ తండా, ధర్మగడ్డ తండాలో నిర్వహించిన ప్రజాపాలనలో ప్రత్యేక అధికారిగా ఎంపీడీవో ఉమామహేశ్వర్, దేవునిగుట్ట తండా, దుబ్బ తండాల్లో ప్రత్యేక అధికారిగా తహసీల్దార్ హుస్సేన్ వ్యవహరించారు. ఇప్పటి వరకు 16 గ్రామాల నుంచి 8,794 దరఖాస్తులు స్వీకరించినట్లు వారు తెలిపారు. ధరావత్ తండాలో 329 కుటుంబాలుండగా 181 దరఖాస్తులు, ధర్మగడ్డ తండాలో 236 కుటుంబాలకు 150, దేవునిగుట్ట తండాలో 154 కుటుంబాలకు 87, దుబ్బతండాలో 117కుటుంబాలకు 113 దరఖాస్తులు ప్రజలు అందించారు. గ్రామసభలను డీపీవో రంగాచారి పరిశీలించారు.

జనగామ రూరల్‌లో..

జనగామ రూరల్ : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ఎంపీపీ మేకల కళింగరాజు అన్నారు. మంగళవారం మండలంలోని పసరమడ్ల, ఎర్రగొల్లపహాడ్, చౌడారం, వెంకిర్యాల గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలనలో ఆయన మాట్లాడారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమానికి ఎవరైనా హాజరుకాకుంటే ఈనెల 6వ తేదీ వరకు తమ దరఖాస్తులను ఎంపీడీవో కార్యాలయంలో, లేదా గ్రామ పంచాయతీలో అందించాలన్నారు.

కార్యక్రమంలో తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి, ఎంపీవో ఉప్పగల్లు సంపత్‌కుమార్, ప్రత్యేక అధికారి చౌడేశ్వరి, సర్పంచులు శివరాత్రి స్వప్నారాజు, వంగా ల రేణుకాశంకర్, ముక్క రాజయ్య, లక్ష్మీనర్సయ్య, అధికారులు భిక్షపతి, మాధవ రెడ్డి, అనిల్, నరేందర్, రాజు, సౌమ్య, పంచాయతీ అధికారులు వాసంతి, రాజు, నాయకులు మైసాగౌడ్, మిద్దెపాక సిద్ధులు, భూపాల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు ఫారాల కోసం వడిచర్లలో ఆందోళన

వడిచర్లలో వివరాలు సేకరిస్తున్న వలంటీర్లు

లింగాలఘనపురం : మండలంలోని వడిచర్లలో మంగళవారం జరిగిన ప్రజాపాలనలో కొంతసేపు గందరగోళం నెలకొంది. గ్రామానికి దాదాపు 900 దరఖాస్తులు అవసరముండగా, అధికారుల లెక్కల ప్రకారం 608గా నిర్ణయించి 500 దరఖాస్తులను పంపిణీ చేశారు. దరఖాస్తులు లభించని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తూ అందరికీ ఫారాలు ఇచ్చాకే దరఖాస్తులు స్వీకరించాలని కో రారు. కార్యక్రమాన్ని అడ్డుకోవడంతో అర గంటసేపు గందరగోళం నెలకొంది. ఎంపీడీవో సురేందర్‌నాయక్ జోక్యం చేసుకుంటూ అందరికీ దరఖాస్తు ఫారాలను అందిస్తామని తెలుపడంతో పరిస్థితి అదుపులోకి వచ్చి గ్రామసభ కొనసాగింది.

పైసా ఖర్చు లేకుండా ప్రభుత్వ ఫలాలు అందించాలి

- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- జిల్లా కేంద్రంలో 'ప్రజాపాలన' పరిశీలన

22వ వార్డులో దరఖాస్తుదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ, జనవరి 2 (నమస్తే తెలంగాణ) : రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన లబ్ధిదారులకు మధ్యవర్తులు లేకుండా, పైసా ఖర్చు కాకుండా అందేలా చూడాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం జనగామ పట్టణంలోని 22 వార్డు పరిధి గురుకుల కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. స్థానిక నాయకులతో కలిసి వివిధ పథకాల లబ్ధి కోసం దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన ప్రజలతో పల్లా మాట్లాడారు. వివిధ అంశాలపై అధికారులతో మాట్లాడి అక్కడి సిబ్బందికి సూచనలు చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ముందుగా నిరుపేదలకు అందేలా చూడాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు.

ఎన్నికల వరకే రాజకీయాలుండాలి..

తరిగొప్పుల : ఎన్నికల వరకే రాజకీయాలుండాలని, ఆ తర్వాత అభివృద్ధిలో పోటీపడాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని నర్సాపూర్‌లో నిర్వహించిన ప్రజాపాలనలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరారు. ఎన్నికల సమయంలో ప్రతి ఇంటికి వెళ్లి ఓట్లు ఎలా అడిగామో, ప్రస్తుతం ప్రభుత్వ పథకాలు కూడా ప్రజలకు అందేలా చూడాలన్నారు. దరఖాస్తు చేసుకునే వారికి బీఆర్ఎస్ నాయకులు సహకారం అందించాలన్నారు. నర్సాపూర్ ప్రజలు తనను ఎన్నికల్లో ఆశీర్వదించారని, వారికి జీవితాంతం రుణపడి ఉంటానని పల్లా చెప్పారు. నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు సూచించారు.

కార్యక్రమంలో ఎంపీపీ జొన్నగాని హరిత, ఇన్‌చార్జి ఎంపీడీవో దేవేందర్, ఎంపీవో హలాం, వైస్ ఎంపీపీ చెన్నూరి ప్రమీల, సర్పంచులు బెల్లం రాజు, దామెర ప్రభుదాస్, ముక్కెర బుచ్చిరాజు, వీరేందర్, ఎంపీటీసీలు జూంలాల్‌నాయక్, మంగ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పింగిళి జగన్మోహన్‌రెడ్డి, అధికార ప్రతినిధి చిలువేరు లింగం, నాయకులు జొన్నగాని సుదర్శన్‌గౌడ్, సంజీవ, మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, ఎడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, తాళ్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, సతీశ్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమం కోసమే 'ప్రజాపాలన'

కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య

దర్దేపల్లిలో దరఖాస్తు ఫారాలను పరిశీలిస్తున్న కలెక్టర్ శివలింగయ్య

పాలకుర్తి రూరల్/జఫర్‌గఢ్/ కొడకండ్ల, జనవరి 2: ప్రజల సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య అన్నారు. మంగళవారం పాలకుర్తి మండలంలోని దర్దేపల్లి, తొర్రూరు(జే) గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభలకు అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్, డీపీవో, నియోజకవర్గ ప్రత్యేకాధికారి రంగాచారిలతో కలిసి ఆయన పరిశీలించారు. దరఖాస్తులు స్వీకరిస్తున్న ప్రక్రియను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ప్రతి కేంద్రం లో దరఖాస్తు దారులకు కావాల్సినన్ని ఫారాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రజల సౌకర్యార్థం ప్రజాపాలన కేంద్రాల వద్ద టెంట్లు, కుర్చీలు తాగునీటి వసతి కల్పించామన్నారు. జిరాక్స్ సెంటర్ల యజమానులు దరఖాస్తు ఫారాలను విక్రయించినా, జిరాక్స్ తీసి ఎక్కువ డబ్బులు తీసుకున్నా చర్యలు తప్పవని హెచ్చరించారు.

అధికారులపై కలెక్టర్ ఆగ్రహం..

జిరాక్స్ ఫారాలకు ఎంత తీసుకుంటున్నారని దర్దేపల్లిలో దరఖాస్తుదారులను కలెక్టర్ ప్రశ్నించగా నిర్వాహకులు రూ.5 చొప్పున తీసుకుంటున్నారు సార్ అని చెప్పారు. ఫొటోగ్రాఫర్ రూ.100 నుంచి రూ.150 తీసుకుంటున్నాడని చెప్పారు. దీంతో కలెక్టర్ శివలింగయ్య డీఆర్‌డీవో మొగిలప్ప, తహసీల్దార్ వెంకటేశంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిరాక్స్ సెంటర్ల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రూ.1000ఫైన్ విధించారు. ఆనంతరం పోస్టు ఆఫీస్‌ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వనపర్తి అశోక్‌కుమార్, ఎంపీవో రవికుమార్, సర్పంచ్‌లు ఇమ్మడి ప్రకాశ్, నాయిని మల్లారెడ్డి, ఎంపీటీసీలు మంద వీరలక్ష్మీ సోమయ్య, మడిపెల్లి కౌసల్య సోమయ్య, పంచాయతీ కార్యదర్శి జయశ్రీ, పాల్గొన్నారు. ఇదిలా ఉండగా జఫర్‌గఢ్ మండలం సాగరం, లక్ష్మీనాయక్‌తండా, తిమ్మాపూర్, తిడుగులో గ్రామసభలను నిర్వహించారు. కలెక్టర్ శివలింగయ్య క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో వాసం రామ్మూర్తి, మండల స్పెషలాఫీసర్ శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీధర్‌స్వామి పాల్గొన్నారు. తిమ్మాపూర్, లక్ష్మీనాయక్ తండాల్లో నిర్వహించిన గ్రామ సభలకు జడ్పీటీసీ ఇల్లందుల బేబి, తహసీల్దార్ ఆంజనేయులు, ఆర్ఐ అనిల్‌కుమార్ పాల్గొన్నారు. మరోవైపు కొడకండ్ల మండలం లక్ష్మక్కపల్లి, పాకాల గ్రామాల్లో ప్రజాపాలనను కలెక్టర్ శివలింగయ్య పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దరఖాస్తులు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీవో రంగాచారి, తహసీల్దార్ అంజయ్య పాల్గొన్నారు.

నాలుగో రోజు 'ప్రజాపాలన'కు 1522 దరఖాస్తులు

జనగామ చౌరస్తా, జనవరి 2 : 'ప్రజాపాలన'లో భాగంగా మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాల కోసం నాలుగో రోజు మంగళవారం జనగామ పట్టణంలోని 6, 7, 22, 27వ వార్డుల్లో లబ్ధిదారుల నుంచి మొత్తం 1522 దరఖాస్తులు స్వీకరించినట్లు మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ చంద్రమౌళి తెలిపారు. వీటిలో 1522 దరఖాస్తులు ఆరు గ్యారెంటీల పథకానికి సంబంధించినవని తెలిపారు. 294 దరఖాస్తులు రేషన్‌కార్డు, ఇతరాత్ర వాటికి సంబంధించినవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 6, 7, 22, 27వ వార్డుల కౌన్సిలర్లు వంగాల కల్యాణి మల్లారెడ్డి, మల్లవరం అరవిందర్‌రెడ్డి, దేవరాయ నాగరాజు, బాల్దె కమలమ్మ, మహంకాళి హరిశ్చంద్రగుప్తా తదితరులు పాల్గొన్నారు.

వాసవీ, వనితా క్లబ్ కార్యవర్గాల ప్రమాణ స్వీకారం

జనగామ చౌరస్తా, జనవరి 2 : వాసవీ, వనితా క్లబ్‌ల గ్రేటర్ జనగామ నూతన కార్యవర్గం పదవీ ప్రమాణ స్వీకారం మంగళవారం స్థానిక సిరి వేడుకల మందిరంలో నిర్వహించారు. క్లబ్‌ల అధ్యక్ష, కార్యదర్శులుగా పడకంటి రవీందర్, డాక్టర్ మాధంశెట్టి వరూధిని, గంగిశెట్టి అనుజ, గట్టు రాధాకృష్ణ, కోశాధికారులుగా కొత్తకొండ సంతోష్, పులిగిళ్ల నాగమణి కలిసి వీఎన్‌కేసీజీఎఫ్ గంపా సాంబమూర్తి ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంకల్ప గార్లపాటి శ్రీనివాసులు, ఎన్ సంజీవరెడ్డి, దొడ్డ మోహన్‌రావు, సంతోష్‌కుమార్, గీత, నూతన కుమార్, నాగభూషణం, సత్యనారాయణరావు, కిశోర్ కుమార్, గౌరీ శంకర్, వెంకటేశ్వర్లు, పోకల లింగయ్య, పజ్జూరి గోపయ్య, జయహరి, హరిశ్చంద్ర గుప్త, శ్రీనివాస్, లింగమూర్తి పాల్గొన్నారు.

అశ్రునయనాల మధ్య నితిన్ అంత్యక్రియలు

బచ్చన్నపేట, జనవరి 2 : హైదరాబాద్‌లోని నగరం పటాన్‌చెరువు సమీపం లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బీటెక్ విద్యార్థి పాకాల నితిన్ అంత్యక్రియలు మంగళవారం అలింపూర్‌లో అశ్రునయనాల మధ్య నిర్వహించారు. పాకాల సంతోష, కిష్టయ్య దంపతుల రెండో సంతానం నితిన్ అందరితో కలివిడిగా ఉండేవాడు. ఉన్నత చదువులతో కుటుంబానికి అండగా ఉంటాడని భావిస్తే రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు విషాదంలో మునిగిపోయారు.

నేడు 10, 14, 25, 28 వార్డుల్లో 'ప్రజాపాలన'

జనగామ చౌరస్తా, జనవరి 2 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన'లో దరఖాస్తుల స్వీకరణ బుధవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జనగామ పట్టణంలోని 10, 14, 25, 28వ వార్డుల్లో ఉంటుందని అధికారులు తెలిపారు. 10వ వార్డుకు సంబంధించి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం, 14వ వార్డుకు సంబంధించి అంబేద్కర్ నగర్ కమ్యూనిటీ హాల్, 25వ వార్డుకు సంబంధించి గడి బజార్ ఈ-సేవా కేంద్రం, 28వ వార్డుకు సంబంధించి గుండ్లగడ్డ యూపీఎస్ కేబీ (కొత్తబస్తీ)లో ప్రజల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తారు. 4వ తేదీన 17, 23, 29, 30వ వార్డుల్లో ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరిస్తారు. 17వ వార్డుకు సంబంధించి వెంకన్న కుంటలోని జూబ్లీ ఫంక్షన్ హాల్, 23వ వార్డుకు సంబంధించి నెహ్రూపార్కు ఏరియలోని సెయింట్ పాల్స్ హైస్కూల్, 29వ వార్డుకు సంబంధించి గుండ్లగడ్డ మహిళా సంఘం భవనం, 30వ వార్డుకు సంబంధించి ధర్మకంచ సంగరొళ్ల చౌరస్తాలో దరఖాస్తులు స్వీకరిస్తారు.

అయోధ్య రాముడి అక్షింతలతో శోభాయాత్ర

దేవరుప్పుల, జనవరి 2: అయోధ్య రాముడి అక్షింతలతో మంగళవారం మండల కేంద్రంలో రామ భక్తులు శోభాయాత్ర నిర్వహించారు. సోమవారం సాయంత్రం అక్షింతలు చేరగా, స్థానిక భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో భద్రపర్చారు. మంగళవారం ఉదయం ఆలయానికి భక్తులు చేరుకున్న అనంతరం పూజలు చేసి శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా అక్షింతల పంపిణీ నిర్వాహకులు తోటకూరి పాండు కృష్ణ, పెద్దాపురం వెంకటేశ్వరశర్మ, ఏల అనిల్, దుబ్బ రాజశేఖర్ మాట్లాడారు. బుధవారం ఉదయం నుంచి అక్షింతలను అన్ని గ్రామాలకు చేర్చి ఇంటింటికీ పంపిణీ చేస్తామన్నారు.

కొడకండ్లలో..

కొడకండ్ల : అయోధ్య రామయ్య అక్షింతల వితరణ కార్యక్రమాన్ని రామభక్తులు మండల కేంద్రంలో మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ నెల 22న అయోధ్యలోని రామ మందిరంలో బాలరాముడి విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్న సందర్భంగా 516 మంది వేదపండితులతో పూజించిన అక్షింతలను ఇంటింటికీ అందజేయనున్నట్లు తెలిపారు. పాలకుర్తి గతం శర్మ, పిండిపోలు నాగదక్షిణమూర్తి, సోమయ్య, సర్పంచ్ పసునూరి మధుసూదన్, మార్కెట్ చైర్మన్ పేరం రాము, ఈజీఎస్ డైరెక్టర్ అందె యాకయ్య, శింగరం చంద్రయ్య, అమరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

చిల్పూరు,జనవరి 2 : చిన్నపెండ్యాల శివారులోని బ్రిడ్జి వద్ద మంగళవారం ఆటోను కారు ఢీకొన్న ఘటనలో ఆటో డైవర్‌తో పాటు ఇద్దరు ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యా యి. స్థానికులు తెలిపిన ప్రకారం.. చిన్నపెండ్యాలకు చెంది న ఆటోడ్రైవర్ ఈర్ల రాజు తన ఆటోలో ప్రయాణికులు పేరాల కుమార్, ఓడల ఉమారాణితో వెళ్తుండగా కారు ఢీకొంది. దీంతో వీరికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితుల ను చికిత్స నిమి త్తం ఎంజీఎం దవాఖానకు కానిస్టేబుల్ వీ రన్న తరలించారని ఎస్సై వినయ్‌కుమార్ తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319403-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రా